గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ వి.వి.ఎస్.రావు

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్. కాంతా రావు

రిఫెర్డ్ కేసు నెంబరు.1/2004

ఉత్తర్వు:

( గౌరనీయ న్యాయమూర్తి శ్రీ వి.వి.ఎస్.రావు ద్వారా)

ఆదాయపు పన్ను చట్టం, 1961, (చట్టము) సెక్షన్ 256(1) క్రింద, కమిషనర్, ఆదాయపు పన్ను హైదరాబాద్, ఈ క్రింది ప్రశ్నను ఈ కోర్టు పరిష్కారము కొరకు పంపి యుండెను.

తన యజమాని నుండి, మదింపుదారుడు పొందిన అదనపు ప్రయాణ భత్యము,ప్రయాణము క్రింద నిజంగా తాను ఖర్చు పెట్టిన మేరకు ఐ.టి.చట్టము సెక్షన్ 10(14) క్రింద,మినహాయింపునకుఅర్హుడైన ఉన్నట్లుఐ.టి. ఏటి నిర్ణయించుట, కేసు యొక్క వాస్తవములు మరియు పరిస్థితులలో చట్టములో సక్రమమేనా ?

ఈ దావా యొక్క సంక్షిప్త వాస్తవం ఈ క్రింది విధంగా ఉంది.ప్రతివాది/మదింపు దారుడు, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషనులో డెవలప్మెంట్ ఆఫీసరు. సంబంధిత మదింపు సంవత్సరంలో ఆయన అదనపు ప్రయాణభత్యము తీసుకొనెను చట్టములోని సెక్షన్ 10(14) క్రింద మొత్తము ప్రయాణ భత్యమును మినహాయింపు కోరెను. మదింపు చేయు అధికారి, దానిని తిరస్కరించెను.కానీ ఆదాయపు పన్ను (అప్పీళ్లు), కమిషనరు దానిని అనుమతించెను.రెవిన్యూ శాఖ అప్పీలులో, అదనపు ప్రయాణ భత్యము సంబంధించి, మదింపు దారుడు,వాస్తవంగా మదింపుదారుడు, ప్రయాణ భత్యాములో తాను పెట్టిన ఖర్చుపెట్టినమేరకుమాత్రమే, చట్టం, సెక్షన్ 10(14) (i) క్రింద మినహాయింపుకుమాత్రమే మదింపుదారునికిలభించుననిట్రిబ్యునల్ నిర్ణయించెను.దీని వలన నష్టబడినరెవెన్యూ శాఖ, ప్రశ్నను ఈ కోర్టు పరిష్కారమునకు పంపియుండెను.

విచారణ సందర్భములో, ఈ కోర్టు యొక్క ప్రచురించబడని తీర్పు లైనట్టి,కమిషనర్ఆఫ్ ఇన్ టాక్స్ విశాఖపట్నంమరియుపి.వి.నరసింహారావు,విశాఖపట్నం(రిఫెర్డ్ కేసు నెంబరు.117/1992 తేది.10.10.1996) ను, జ్యూనియర్ స్టాండింగ్ కౌన్సిల్ మా యొక్క దృష్టికి తీసుకువచ్చెను. ఇటువంటి

ప్రశ్ననే పరిశీలించుచూ, ఈ కోర్టు ఈ క్రింది విధంగా నిర్ణయించెను.

మొత్తము అవసరమైన, మరియు భాధ్యతలు నిర్వర్తించు ప్రత్యేకమైన ప్రయోజనము ఉద్దేశించి, యజమాని ద్వారా, ఉద్యోగికి డబ్బు చెల్లించబడునో, అటువంటి మొత్తమును, అనుమతించబడిన ప్రయోజనమునకు వెచ్చించినట్లుచూపబడినమేరకు మినహాయించవచ్చుననియాఅభిప్రాయము శాసనబద్ధమైన లేకపోయినా, రాష్ట్ర లేక కార్పోరేషన్. ఉద్యోగుల విషయంలో, భాధ్యత నిర్వహణలో అవసరమైన, వాస్తవ వ్యయమును, ఎక్కడైతే, యజమాని సర్వే చేసిన తరువాత, సాధారణంగా అందరు ఉద్యోగులను, నెలవారీ భత్యమును, చెల్లించును అది ఏ ప్రయోజనముకై ఇవ్వబడినదో, ఉద్ధేశ్యము కొరకు మొత్తము ఖర్చు వెచ్చింపబడినదని, భావించవల్సియుండును, ఇవ్వబడిన దానికి కాకుండా అది వెచ్చింపబడిన ఎడల ఉద్యోగి క్రమ శిక్షణా చర్యలకు గురియగును. అటువంటి చర్యలు యజమాని ఉద్యోగిపై తీసుకుంటేతప్పు, అనుమతించబడినదానికే ఖర్చుకు ఉద్యోగి వెచ్చించినట్లుగాపై విధంగా భావించబడుటగావర్తించును. మరియు ప్రతినెలా, ఉద్యోగులు యజమానికి లెక్కలు మరియు రిటర్నుతోపాటుమదింపు అధికారికి సమర్పించవల్సిన అవసరములేదుఅటువంటివిషయములలో, చట్టంలోని సెక్షన్ 10(14) క్రింద మినహాయింపుకొరకు, లెక్కలు, మరియుఓచర్లు/రసీదులుదాఖలు చేయుటకుఆదాయపుపన్ను అధికారులు తప్పనిసరిచేసినట్లైతే, అది తప్పించుకోగల సమయం వృధాకి వ్యయమునకుదారి తీయును అది ఎటువంటి ప్రయోజనము కలుగచేయదు, కానీ దానికి వ్యతిరేకంగా అది నిష్ఫలముగా ఉండును. విషయముపై అభిప్రాయములో, చట్టములోని సెక్షన్ 10 (14) క్రింద, అదనపు ప్రయాణ భత్యముమినహాయింబడవలెనని మేము నిర్ణయించుచున్నాము

అందువలనపరిష్కారమునకువచ్చిన ప్రశ్నకు పి.వి.నరసింహా రావు తీర్పు సమాధానము. ఆ ప్రకారముగా, పరిష్కారము మదింపుదారునికి అనుకూలముగా గాను మరియు రెవెన్యూకు వ్యతిరేకముగాను ధృవీకరించబడినది.

సూచించినకేసు తదనుగుణంగాపరిష్కరించబడింది.

న్యాయమూర్తి , వి.వి.ఎస్.రావు

న్యాయమూర్తి ,ఆర్.కాంతారావు

తేదీ:20.12.2011